సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం । 8 । సెప్టెంబర్ । 2022



ఆయుర్వేదంతో ఆరోగ్యం

ఆయుర్వేద వైద్యం పురాతన కాలం నుంచి మన జీవన విధానంలో ఒక భాగమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు.

8లో



గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే వైద్యాధికారులను ఆదేశించారు.

8లో

ఈ-పంట నమోదుతో రైతులకు మేలు



రైతులతో ఈ- పంట నమోదు చేయించాలని జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాస్ క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు. ఈ-క్రాప్ అమలును పరిశీలించారు.

8లో

న్యూస్‌రీల్

మారుమూల గ్రామాలకు రహదారులు

రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే



కాకూరు రహదారిని పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే

మారేడుమిల్లి: జిల్లాలోని మారుమూల గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్టు రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే తెలిపారు. రహదారుల కోసం స్పందన కార్యక్రమంలో పలువురు అర్జీలు అందజేయడంతో మండలంలోని మారుమూల గ్రామాలైన కాకూరు, ఎల్లివాడ, కొత్తవీధిలను బుధవారం పీవో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీశాఖ అనుమతులు లేక కుట్రవాడ నుంచి కాకూరు గ్రామానికి 11 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం నిలిచిపోయిందని, అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. రోడ్ల ఏర్పాటుకు ఫారెస్ట్ అధికారులతో సంప్రదించినట్టు చెప్పారు. కాకూరు, ఎల్లివాడలకు సెల్ టవర్లు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. కాకూరులోని పాఠశాలను సందర్శించి, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? లేదా? ఆరా తీశారు. మండల కేంద్రంలో గిరిజనుల కోసం కమ్యూనిటీ హాల్‌ను ఏర్పాటు చేయాలని పాములేరు సర్పంచ్ సార్ల రమాదేవి పీవోను కోరారు. అనంతరం మారేడుమిల్లిలో నూతనంగా నిర్మించిన వర్తక కేంద్రాన్ని పీవో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఏఈ జి.డేవిడ్ రాజ్, ఎమ్మార్వో శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎస్.వివేక్ తదితరులు పాల్గొన్నారు.

ఈ క్రాపు నమోదు వేగవంతం

జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్



మాట్లాడుతున్న జేసీ శివ శ్రీనివాస్

రాజవొమ్మంగి: రైతులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పూర్తిగా అందజేసేందుకు ఈ క్రాపు నమోదు తప్పని సరి అని జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వై.వి. సుబ్రహ్మణ్యాచారి, రెవెన్యూ, వ్యవసాయాధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ క్రాపు నమోదు వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 2,78,654 ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతుండగా ఇంత వరకు 62,982 మంది రైతులకు చెందిన 1,36,821 ఎకరాలకు ఈ క్రాపు నమోదు పూర్తయిందన్నారు. ప్రభుత్వ భూములను కూడా పరిగణనలోకి తీసుకొని ఆయా భూముల్లో ఎవరైనా సాగు చేస్తున్నారా అని పరిశీలిస్తున్నట్టు చెప్పారు. ఈ క్రాపు నమోదు పూర్తయిన తరువాత ప్రతి గ్రామంలో సభ నిర్వహించి వివరాలను ప్రజలకు తెలియజేస్తామని చెప్పారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలపవచ్చన్నారు. మ్యుటేషన్‌పై స్థానిక తహసీల్దార్‌తో చర్చించారు. సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్లు పనిచేయడం లేదని స్థానికులు జేసీ దృష్టికి తీసుకు రావడంతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

25 శాతం అనుసంధాన ప్రక్రియ పూర్తి

జిల్లాలో ఇంత వరకు 25 శాతం మేర ఆధార్‌తో ఓటరు కార్డుల అనుసంధాన ప్రక్రియ పూర్తయ్యిందని జేసీ శ్రీనివాస్ తెలిపారు. 22 మండలాల్లో మొత్తం 7,14,669 మంది ఓటర్లు ఉండగా 1,78,928 కార్డులను అనుసంధానం చేసినట్టు చెప్పారు. డీటీ సత్యనారాయణ, ఎంపీడీవో బాపన్నదొర, ఏవో రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ సెకండియర్ విద్యార్థులందరూ పాస్

చింతూరు: వరదల కారణంగా చింతూరు, వీఆర్‌పురం పరీక్ష కేంద్రాల్లో వాయిదా పడిన ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించి ద్వితీయ సంవత్సరం విద్యార్థులను సగటు మార్కుల ప్రాతిపదికన ఉత్తీర్ణులుగా ప్రకటించినట్టు రాజమహేంద్రవరం ఇంటర్మీడియెట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి నూకరాజు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆగస్టు పదో తేదీన జరగాల్సిన కెమిస్ట్రీ, కామర్స్ పరీక్షలను వరదల కారణంగా వాయిదా వేసినట్టు చెప్పారు. దీనికి సంబంధించి సెకండియర్ విద్యార్థులందరినీ ఉత్తీర్ణులుగా ప్రకటించామని ఆయన తెలిపారు. కాగా ఫస్టియర్ విద్యార్థులకు మాత్రం ఈ రెండు పరీక్షలను ఈనెల 12వ తేదీన ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు ఆయా పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు.

నెరవేరిన డివిజనం కల

- చింతూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ఆమోదించిన రాష్ట్ర మంత్రివర్గం
- హర్షం వ్యక్తం చేసిన నాలుగు మండలాల ప్రజలు



నాలుగు మండలాలతో కూడిన చింతూరు డివిజన్ మ్యాప్

చింతూరు: హామీ ఇస్తే తప్పని సరిగా నెరవేర్చే నైజం తనదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి నిరూపించుకున్నారు. వరద ప్రాంతాల పర్యటనలో భాగంగా కొత్తగా చింతూరు డివిజన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆయన ఇక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. బుధవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చింతూరు డివిజన్ ఏర్పాటుకు ఆమోదముద్ర వేశారు. దీంతో చింతూరు, కూనవరం, వీఆర్‌పురం, ఎటపాక మండలాల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఖమ్మం జిల్లా భద్రాచలం డివిజన్‌లో ఈ నాలుగు మండలాలు ఉండేవి. 2014లో రాష్ట్ర విభజన అనంతరం ఎటపాక కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుచేసి సబ్ కలెక్టర్, ఆర్డీవో స్థాయి అధికారులను నియమించారు. ఇటీవల జిల్లాల పునర్విభజనలో భాగంగా ప్రభుత్వం ఎటపాక రెవెన్యూ డివిజన్‌ను రద్దుచేసి, ఈ నాలుగు మండలాలను రంపచోడవరం రెవెన్యూ డివిజన్‌లో కలిపింది. దీంతో ఈ నాలుగు మండలాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తాయి. పోలవరం ముంపు మండలాలు కావడంతో భూసేకరణ, పరిహారం, పునరావాసంతో పాటు రెవెన్యూ, భూముల సమస్యలు అధికంగా ఉండడంతో ఇక్కడి ప్రజలకు రంపచోడవరం వెళ్లేందుకు దూరాభారంగా మారింది.

ఎటపాక డివిజన్‌గా ఉన్నా..

గతంలో ఎటపాక రెవెన్యూ డివిజన్‌గా ఉన్నా చింతూరు కేంద్రంగానే అధికారులు కార్యకలాపాలు నిర్వహించేవారు. ప్రధానంగా చింతూరులో ఐటీడీఏ కార్యాలయం కూడా ఉండడంతో ఇక్కడ నియమించే అధికారులకు ఐటీడీఏ పీవోతో పాటు సబ్ కలెక్టర్ లేదా ఆర్డీవోగా అదనపు బాధ్యతలు కూడా అప్పగించేవారు. చింతూరు, ఎటపాకల్లో విధులు నిర్వహించేందుకు అధికారులకు ఇబ్బందులు తలెత్తుండడంతో డివిజన్ కార్యాలయాన్ని చింతూరుకు తరలించారు. కాగా జిల్లాల పునర్విభజనలో భాగంగా ఎటపాక రెవెన్యూ డివిజన్ రద్దవడంతో ఇక్కడి సిబ్బంది రంపచోడవరం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో విధులు నిర్వహించేందుకు వెళ్లిపోయారు.



కొత్తగా ఏర్పాటైన చింతూరు డివిజన్ కేంద్రం వ్యూ

హామీ నెరవేర్చిన ముఖ్యమంత్రి

ఇటీవల వరద ముంపు ప్రాంతాల పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చింతూరు మండలం కుయిగూరు, చట్టిలో పర్యటించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజన్ ఎత్తివేయడంతో తాము చాలా ఇబ్బందులు పడుతున్నామని, పోలవరం భూ సమస్యలతో పాటు ఇతర సమస్యలపై రంపచోడవరం వెళ్లాలంటే దూరాభారంగా మారిందని ఇక్కడి ప్రజలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి చింతూరు కేంద్రంగా కొత్త రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బుధవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో దీనికి ఆమోదం తెలపడంతో డివిజన్ వ్యాప్తంగా హర్షం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం కొత్తగా ఏర్పాటైన చింతూరు డివిజన్‌లో మొత్తం 1,35,084 మంది జనాభా ఉండగా 90,929 మంది ఓటర్లున్నారు. వీరిలో 82,992 మంది ఎస్టీ జనాభా ఉన్నారు.

కొత్తగా ఏర్పాటైన చింతూరు డివిజన్ వివరాలు

మండలాలు	పంచాయతీలు	గ్రామాలు	పురుషులు	మహిళలు	జనాభా
చింతూరు	18	125	19,630	20,971	40,601
కూనవరం	16	78	12,834	14,289	27,123
వీఆర్‌పురం	11	73	12,168	13,430	25,598
ఎటపాక	21	111	20,744	21,018	41,762
మొత్తం	66	387	65,376	69,708	1,35,084

గిరిజనులంతా వైఎస్సార్‌సీపీ పక్షమే



సమావేశంలో మాట్లాడుతున్న టీటీడీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ విశాఖ ఉమ్మడి జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, వేదిపై ఎంపీ గొడ్డేటి మాధవి, ప్రభుత్వ విప్ ధర్మశ్రీ, ఎమ్మెల్యేలు పాల్గుణ, భాగ్యలక్ష్మి, జెడ్పీ,జీసీసీ చైర్‌పర్సన్‌లు సుభద్ర, డాక్టర్ స్వాతిరాణి, ట్రైకార్ చైర్మన్ బుల్లిబాబు, మాజీ మంత్రి బాలరాజు, డాక్టర్ నర్సింగరావు, ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్

- తండ్రి ఆశయాలు నెరవేర్చడమే సీఎం జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యం
- సీఎం అయిన నెల రోజులకే బాక్సైట్ జీవో 97రద్దు
- మూడున్నరేళ్ల పాలనలో గిరిజనుల ప్రగతి
- రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణం
- రూ.12కోట్లతో అరకులోయలో మహిళా డిగ్రీ కళాశాల నిర్మాణం
- అరకులోయలో వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి కృషి
- టీటీడీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ విశాఖ ఉమ్మడి జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి

సాక్షి,పాడేరు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలను నెరవేర్చడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని టీటీడీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ విశాఖ ఉమ్మడి జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు.అరకులోయలోని హరిత రిసార్ట్సులో పాడేరు, అరకు నియోజకవర్గాల వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో బుధవారం సమావేశం నిర్వహించారు. అరకులోయ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సుధాకర్‌ను అందరికీ వైవీ సుబ్బారెడ్డి పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం అయిన నెలరోజులకే జగన్‌మోహన్ రెడ్డి బాక్సైట్ అనుకూల జీవోలన్నింటిని రద్దు చేశారని చెప్పారు. రూ.500 కోట్లతో పాడేరులో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయని, అరకు పార్లమెంట్ పరిధిలో పార్వతీపురం మన్యం, పాడేరు అల్లూరి సీతారామరాజు జిల్లాలను ఏర్పాటు చేసి సీఎం గిరిజనులకు మరింత మేలు చేశారని చెప్పారు. గిరిజనులు ప్రగతి పథకంలో పయనిస్తున్నారని తెలిపారు. అరకులోయలో మహిళా డిగ్రీ కళాశాల నిర్మాణానికి రూ.12కోట్లు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. అరకులోయలో టీటీడీ నిధులతో భారీ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించేందుకు సీఎం జగన్‌మోహన్ రెడ్డితో చర్చిస్తామని ఆయన తెలిపారు. గిరిజనులంతా వైఎస్సార్‌సీపీకి అన్ని ఎన్నికల్లోనూ అండగా నిలుస్తున్నారని, రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలోను వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సుధాకర్‌ను గెలిపించాలని, అలాగే 2024 ఎన్నికల్లో కూడా అరకు పార్లమెంట్ పరిధిలోని పార్లమెంట్, అన్ని అసెంబ్లీ స్థానాల్లోనూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత కూడా ప్రతి కార్యకర్తపైన ఉందన్నారు.



మాట్లాడుతున్న బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్

ఏ ఎన్నికల్లోనైనా వైఎస్సార్‌సీపీదే విజయం

గిరిజన ప్రాంతాల్లోని ప్రజలంతా వైఎస్సార్‌సీపీ పక్షానే ఉన్నారని అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, చోడవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, అరకు, పాడేరు ఎమ్మెల్యేలు చెట్టి పాల్గుణ, కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్రలు తెలిపారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పెద్ద ఎత్తున జరుగుతోందన్నారు. ఎప్పుడు ఎన్నికలొచ్చిన వైఎస్సార్‌సీపీదే విజయమని, సీఎం జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వాన్నే ప్రజలు మరోసారి కోరుకుంటున్నారని వారు చెప్పారు.

అందరి సహకారంతో విజయం సాధిస్తా : ఎమ్మెల్సీ అభ్యర్థి

గిరిజన ప్రాంతాల ప్రజలతో తనకు పదేళ్ల నుంచి అనుబంధం ఉందని, 2014, 2019 ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి తనవంతు బాధ్యతను విజయవంతంగా నిర్వహించానని, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ తెలిపారు. ఉత్తరాంధ్రలోని పట్టభద్రుల నమోదుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. అన్ని వర్గాల ప్రజలు సహకారంతో విజయం సాధిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నర్సింగరావు, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, ఎస్టీ కమిషన్ సభ్యుడు మత్స్యరాస విశ్వేశ్వరరాజు, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్, ఎస్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధరస్వామి, రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు జల్లి సుధాకర్, శెట్టి అప్పాలు, సమర్థి రఘునాథ్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డికి ఘన సన్మానం

టీటీడీ చైర్మన్, ఉమ్మడి విశాఖ జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డిని బుధవారం అరకులోయలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘనంగా సన్మానించాయి. అరకు,పాడేరు ఎమ్మెల్యేలు చెట్టి పాల్గుణ, కొట్టగుల్లి భాగ్యలక్ష్మితో పాటు అరకు, పాడేరు నియోజకవర్గాల పరిధిలోని నేతలు శెట్టి అప్పాలు, మాజీ ఎంపీపీ అరుణకుమారి, మాజీ సర్పంచ్ సమర్థి గులాబి, పట్నాసి ఫౌండేషన్ చైర్మన్ దీనవల్లి, పలువురు నేతలు, కార్యకర్తలు దుశ్శాలువాలతో సన్మానించారు. వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధరస్వామి, పట్నాసి ఫౌండేషన్ చైర్మన్ దీనవల్లిలు పలు సమస్యలపై వేర్వేరుగా సుబ్బారెడ్డికి వినతిపత్రాలు అందజేశారు.

నవజాత శిశు సంరక్షణ కేంద్రానికి మరమ్మతులు

కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాలు

సాక్షి, పాడేరు: స్థానిక జిల్లా ఆస్పత్రిలోని నవజాత శిశు సంరక్షణ కేంద్రం భవనానికి వెంటనే మరమ్మతులు చేయించాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం ఆయన జిల్లా ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని వార్డులను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవసరమైన ఆక్సిజన్ అందుబాటులో ఉంచాలని, ఖాళీ సిలిండర్లను ఎప్పటికప్పుడు ఫిల్ చేయించాలని ఆదేశించారు. ఆస్పత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. టాయిలెట్స్, డ్రైనేజీ వ్యవస్థ బాగులేనందున వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఏపీఎంఎస్ఐడీసీ అధికారులను ఆదేశించారు. ప్రతి కేసు ఆరోగ్యశ్రీ కింద నమోదు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ లేనివారి వివరాలు అందజేస్తే అర్హతల మేరకు ఆరోగ్యశ్రీ కార్డు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న డాక్టర్లు, వైద్య సిబ్బంది వివరాలు అందిస్తే భర్తీకి తగు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం బ్లడ్ బ్యాంకును సందర్శించి అవసరమైన పరికరాలు, రక్త నిల్వల లైసెన్సు కోసం ప్రతిపాదనలు పంపినట్టు చెప్పారు. బ్లడ్‌బ్యాంకు కేంద్రంలో కూడా టాయిలెట్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆస్పత్రి పర్యవేక్షకుడు డాక్టర్ శంకర్ ప్రసాద్, డాక్టర్లు సాయి, శ్రీలత తదితరులు ఉన్నారు.



ఆస్పత్రిలో వార్డులో రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్

వ్యాధుల నియంత్రణకు చర్యలు



మాట్లాడుతున్న పీవో రామశేషు

చింతూరు: స్థానిక ఐటీడీఏ పరిధిలోని నాలుగు మండలాల్లో వ్యాధుల నియంత్రణకు తగిన చర్యలు తీసుకుంటామని చింతూరు ఐటీడీఏ పీవో రామశేషు తెలిపారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. డెంగ్యూ, ఇతరవ్యాధులపై క్షేత్రస్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. డెంగ్యూ వైద్యం,పరీక్షలపేరుతో ఆర్ఎంపీలు, ప్రైవేటు ల్యాబ్ నిర్వాహకులు అధికంగా నగదు వసూలు చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చింతూరు ఏరియా ఆస్పత్రిలో రెగ్యులర్ వైద్యుల నియామకానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

త్వరలో 'ఫ్యామిలీ డాక్టర్'

డీఎంహెచ్‌వో సుజాత

కొయ్యూరు: జిల్లాలోని 22 మండలాల్లో త్వరలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు డీఎంహెచ్‌వో బి.సుజాత తెలిపారు. రాజేంద్రపాలెం పీహెచ్‌సీని డీటీసీవో విశ్వేశ్వరనాయుడుతో కలిసి ఆమె బుధవారం తనిఖీ చేశారు. మందుల సరఫరా వివరాలను తెలుసుకుని, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ అమలులో భాగంగా ప్రతి పీహెచ్‌సీకి ఇద్దరు వైద్యాధికారులను కేటాయించనున్నట్టు చెప్పారు. వైద్యాధికారులు నెలకు రెండు మూడుసార్లు విధిగా ఒక్కో సచివాలయం పరిధిలో వైద్య శిబిరాలను నిర్వహిస్తారని తెలిపారు.

వైద్యులకు ఫోన్లు

వైద్యులకు ఫోన్లు ఇస్తామని, వాటికి సీయూజీ సిమ్‌లు ఉంటాయన్నారు. వైద్యులు బదిలీ అయినా కొత్తగా వచ్చిన వారికి ఇబ్బందులు ఉండవని చెప్పారు.దీని వల్ల రోగులకు సకాలంలో వైద్యం అందుతుందని చెప్పారు. త్వరలో వైద్యుల పోస్టులను భర్తీ చేస్తారన్నారు. సబ్‌సెంటర్ల పునర్వ్యవస్థీకరణకు ప్రతిపాదిస్తామన్నారు. రాజేంద్రపాలెం వైద్యుడు సంపత్‌బాబు, సీహెచ్‌వో ప్రశాంత్ పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో సుజాత,పక్కన డీటీసీవో విశ్వేశ్వరనాయుడు

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించం

చింతపల్లి/గూడెంకొత్తవీధి: సీజనల్ వ్యాధుల పట్ల వైద్యసిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత హెచ్చరించారు. చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలాల్లోని లోతుగెడ్డ, పెదవలస, జీకేవీధి పీహెచ్‌సీలను బుధవారం ఆమె తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో వ్యాధులు ప్రబలితే వెంటనే వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. ఏడీఎంహెచ్‌వో లీలాప్రసాద్ పలు పీహెచ్‌సీలను సందర్శించి గిరిజనులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీటీసీవో విశ్వేశ్వరనాయుడు, వైద్యాధికారులు లక్ష్మీకాంత్ , కోమలి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించేలా అవగాహన

సాక్షి,పాడేరు: విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించే విధంగా వినియోగదారులకు అవగాహన కల్పించాలని ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ మహేంద్రనాథ్ సూచించారు. స్థానిక విద్యుత్ పంపిణీ సంస్థ డీఈఈ, ఏఈఈ కార్యాలయాలను ఆయన బుధవారం సందర్శించారు. విద్యుత్ సబ్ స్టేషన్‌ను కూడా తనిఖీ చేశారు. అనంతరం అధికారులు, సిబ్బందితో డివిజన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేంద్రనాథ్ మాట్లాడుతూ 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగం చేస్తున్న ఎస్టీ లబ్ధిదారులందరికీ ఆధార్ అప్‌డేట్ చేయాలని ఆదేశించారు.



మోదకొండమ్మకు పూజలు చేస్తున్న మహేంద్రనాథ్

మోదమ్మకు పూజలు : ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ మహేంద్రనాథ్ బుధవారం పాడేరులోని మోదకొండమ్మ ఆలయంలో అమ్మవారికి పూజలు జరిపారు. పాడేరు ఏడీ భాస్కరరావు, ఏఈ కె.ప్రభాకరరావు, ఆలయకమిటీ ప్రతినిధి కొట్టగుల్లి రామారావులు ఎస్ఈ సన్మానించారు.

అంతర్జాతీయ స్థాయికి మన్యం కాఫీ

- కొనుగోలుకు వ్యాపారులు పోటీపడేలా చర్యలు
- పాడేరు ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ

చింతపల్లి: గిరిజన రైతులు పండిస్తున్న కాఫీని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లి, పలు దేశాల వ్యాపారులు పోటీపడి కొనుగోలుకు ముందుకు వచ్చేలా చేయడమే తమ లక్ష్యమని పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ అన్నారు. స్థానిక ఎకో పల్పింగ్ యూనిట్‌లో చింతపల్లి, గూడెంకొత్తవీధి, జి.మాడుగుల మండలాల గిరిజన కాఫీ ఉత్పత్తిదారుల పరస్పర సహకార సహాయక పరపతి సంఘం నాల్గో సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పీవో మాట్లాడుతూ ఈ ఏడాది 15 వేల మెట్రిక్ టన్నుల కాఫీ పండ్లు కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు చెప్పారు. రైతుల ఇళ్లకు వెళ్లి కాఫీని కొనుగోలు చేస్తామని, అందుకు రవాణా చార్జీలు కూడా ఐటీడీఏ భరిస్తుందన్నారు. కాఫీ పండ్లు విక్రయించిన మూడు రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నగదు జమ చేస్తామని తెలిపారు. కాఫీ సాగు చేస్తున్న గిరిజన రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలన్నారు. కాఫీ ఉత్పత్తి దారుల సంఘంలో ఇప్పటి వరకు 3,500 మంది సభ్యత్వం పొందారని, ఈ ఏడాది 20 వేల మందిని సభ్యులుగా చేర్పించేందుకుచర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎకో పల్పింగ్ యూనిట్‌లో కాఫీతో పాటు, మిరియాలు, పసుపు శుద్ధిచేసేందుకు తగినచర్యలు చేపడతామని చెప్పారు. గిరిజన రైతులకు సిల్వర్ ఓక్ మొక్కలు పంపిణీ చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. పీహెచ్‌వో అశోక్,యూనియన్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ, మాక్స్ అధ్యక్షుడు కొండలరావు,డైరెక్టర్లు గిరిప్రసాద్,విష్ణుమూర్తిపాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యాలు పూర్తి చేయాలి

చింతపల్లిరూరల్: ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ అన్నారు. బుధవారం చింతపల్లి, గూడెంకొత్తవీధి, కొయ్యూరు మండలాల అధికారులతో సమావేశం నిర్వహించారు. అన్ని మండలాల్లో సచివాలయ భవనాలు, ఆర్బీకేల నిర్మాణాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. భవనాల నిర్మాణం సకాలంలో పూర్తి చేసేందుకు సర్పంచ్‌లు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి ఎంపీడీవో సీతయ్య, మూడు మండలాల ఇంజినీరింగ్ అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

భవన నిర్మాణాల ఖర్చులు ఆన్‌లైన్‌లో నమోదు

సాక్షి,పాడేరు: రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో భవన నిర్మాణాలకు మంజూరు చేసిన నిధులు, ఖర్చుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ ఆదేశించారు. బుధవారం అన్ని మండలాల ఎంపీడీవోలు, ఉపాధిహామీ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, సీడీపీవోలతో జూమ్ సమావేశం నిర్వహించారు.



సమావేశంలో మాట్లాడుతున్న పీవో గోపాలకృష్ణ

ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్బీకేలు, సచివాలయాల భవన నిర్మాణాలు, నాడు-నేడు రెండవ విడతలో పాఠశాలలు, అంగన్‌వాడీ భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఉపాధిహామీ పథకం పనులను పర్యవేక్షించాలని, జాబ్ కార్డుల క్రమబద్ధీకరణపై దృష్టి సారించాలని ఆదేశించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను వెంటనే వినియోగంలోకి తేవాలన్నారు. గిరిజన సంక్షేమ ఈఈ డి.వి.ఆర్.ఎం. రాజు, డీఈవో డాక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల వార్డెన్ సస్పెన్షన్

రాజవొమ్మంగి: స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమపాఠశాలలో వార్డెన్‌గా పనిచేస్తున్న దేవతయ్యను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఓ సర్టిఫికెట్ కోసం దేవతయ్య స్థానిక పీహెచ్‌సీకి మంగళవారం వెళ్లారు. అక్కడ విధి నిర్వహణలో ఉన్న డాక్టర్ శ్రీదుర్గపై దురుసుగా ప్రవర్తించాడన్నది అభియోగం. ఆస్పత్రికి వచ్చిన దేవతయ్య తనపై దురుసుగా ప్రవర్తించడమేకాక విలేకరులను తీసుకొని వస్తానని వేధిస్తున్నాడని డాక్టర్ శ్రీదుర్గ కలెక్టర్‌కు ఫోన్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన కలెక్టర్... దేవతయ్యను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, వాటిని అమలు చేశామని ఏటీడబ్ల్యూవో ఎం.హాసిని తెలిపారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



రైతులకు సూచనలిస్తున్న నాగేంద్రప్రసాద్

కొయ్యూరు: వర్షాలు కురిసే సమయంలో జీడి రైతులు తోటల్లో సస్యరక్షణ చర్యలు చేపడితే వర్షపునీరు భూమిలోకి ఇంకి తోటలను బలోపేతం చేస్తుందని బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్ రైతులకు సూచించారు. ఆయన బుధవారం కొమ్మిక పంచాయతీ కొత్త తుమ్మలబంధలో జీడి పంట సస్యరక్షణ చర్యలపై రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ అవకాశం ఉన్నచోట్ల దుక్కులు చేయడం మేలని, దీంతో భూసారం పెరుగుతుందన్నారు. తెగులు సోకిన, ఎండిపోయిన కొమ్మలను పూర్తిగా తొలగించాలన్నారు. ఫలితంగా గాలి వెలుతురు చెట్లకు సోకి దోమల ద్వారా ఆశించే తెగుళ్లను తగ్గిస్తుందన్నారు. సేద్య శాస్త్రవేత్త వానా ప్రసాదరావు మాట్లాడుతూ రైతుల సందేహాలను నివృత్తి చేసి, సాగు సూచనలిచ్చారు.

ఆయుర్వేదంతో ఆరోగ్యం

- రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి
- ముగిసిన కమ్యూనిటీ ఆయుర్వేద ప్రాక్టీషనర్ల శిక్షణ
- అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేత



ఆయుర్వేద ప్రాక్టీషనర్లుగా శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థికి సర్టిఫికెట్ అందిస్తున్న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

అడ్డతీగల: ఆయుర్వేద వైద్యం పురాతన కాలం నుంచి మన జీవన విధానంలో అది భాగమని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని వనంతరం (వన మూలికా వైద్యశాల)లో లయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిటీ ఆయుర్వేద ప్రాక్టీషనర్ల శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని, మనలోని రోగ నిరోధకశక్తి పెంపొందించుకోవచ్చన్నారు. కోవిడ్ వ్యాప్తి కాలంలో చాలా మంది ఆయుర్వేద వైద్యాన్ని ఉపయోగించుకుని కరోనా బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకున్నారన్నారు. ఈ వైద్య విధానం మనుగడలో ఉండే విధంగా కృషి చేయడంతో పాటు విలువైన వన మూలికా మొక్కల సంరక్షణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. కమ్యూనిటీ ఆయుర్వేద ప్రాక్టీషనర్లుగా సంవత్సరం పాటు ఆయుర్వేద వైద్యంపై శిక్షణ పొందిన వారికి ప్రభుత్వ గుర్తింపు కోసం కృషి చేస్తానన్నారు. ఆయూష్ శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వెంకటకృష్ణ మాట్లాడుతూ ఏజెన్సీలో ఆయుర్వేద వైద్యుల అవసరం ఎంతో ఉందన్నారు. ఈ మేరకు లయ సంస్థ అందిస్తున్న సేవలను కొనియాడారు. లయ స్వచ్ఛంద సంస్థ కో–ఆర్డినేటర్ జి.బుల్లియ్య మాట్లాడుతూ గతేడాది అక్టోబర్ నుంచి కమ్యూనిటీ ఆయర్వేద ప్రాక్టీషనర్ల శిక్షణ కొనసాగిస్తున్నామన్నారు. వ్యాధులు, మందుల తయారీ, చికిత్స పద్ధతులపై ప్రధానంగా శిక్షణలో తెలియజేశామన్నారు. ఔషధ మొక్కలు గుర్తింపు, వాటి ఉపయోగాలు వివరించామన్నారు. సీతంపేట, పాడేరు, పార్వతీపురం, రంపచోడవరం ఐటీడీఏల పరిధిలోని యువతకు శిక్షణ ఇచ్చామన్నారు. కార్యక్రమంలో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఆయూష్ శాఖ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ వెంకటకృష్ణ సర్టిఫికెట్లను అందజేశారు. లయ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ డామినిక్ డిసౌజా, ఎంపీటీసీ సభ్యురాలు వడ్లమూరి రత్నం, అడ్డతీగల సర్పంచ్ పప్పుల చిట్టమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదుతో రైతులకు మేలు

జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్



గంగవరంలో ఈ-క్రాప్ నమోదు పరిశీలిస్తున్న జేసీ



జాఫ్రా పంట నమోదును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు

గంగవరం: రైతులకు ఈ– పంట నమోదు చేయించాలని అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాస్ క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. మండలంలో ఆయన బుధవారం పర్యటించి, ఈ–క్రాప్ అమలును పరిశీలించారు. రెవెన్యూ, వ్యవసాయశాఖ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ క్రాఫ్ బుకింగ్ వేగవంతంగా చేయాలని, సర్వే నంబర్ వారీగా, భూ విస్తరణంలో పంట ఎంత సాగు చేస్తున్నారో క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. పంట పండించే రైతులు దిగుబడి సాధించిన పంటను ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తరలించి విక్రయించేలా రైతలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ మేరకు గ్రామసభలను నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు.

గంగవరం గ్రామ సచివాలయం తనిఖీ

ఈ సందర్భంగా గంగవరం గ్రామ సచివాలయాన్ని జేసీ శ్రీనివాస్ ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు. జనన, మరణ, కుల ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాలు జారీలో జాప్యం లేకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. తహసీల్దార్ శ్రీమన్నారాయణ, వ్యవసాయాధికారి కె.విశ్వనాథ్, సచివాలయ కార్యదర్శి ఎం.కృష్ణస్వామి, మీఎస్ఏ రెహనా సుల్తానా, వీఆర్వో వెంకన్నదొర, తదితరులున్నారు.

భూపతిపాలెం కెనాల్ ద్వారా సాగునీరు అందించాలని రైతుల వినతి

భూపతిపాలెం కెనాల్ అభివృద్ధికి చర్యలు తీసుకొని ఆయకట్టు భూములకు సాగునీరు అందించాలని గిరిజన రైతులు జేసీని కోరారు. బుధవారం గంగవరం విచ్చేసిన ఆయనను భూపతిపాలెం ఆయకట్టు గిరిజన రైతులు సర్పంచ్ కలుముల అక్కమ్మ, ఉప సర్పంచ్ పరదా వెంకటేశ్వరరావుదొర ఆధ్వర్యంలో ఆయనను కలిసి విన్నవించారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని గిరిజన రైతులకు ఆయన హామీ ఇచ్చారు.

మారేడుమిల్లి: ఏజెన్సీలో ప్రతి రైతు ఈ–పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని అల్లూరి జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు బి.ఎస్.నందు, ఎ.రమేష్ చెప్పారు. రంపచోడవరం సహాయ వ్యవసాయ సంచాలకుడు కె.వి.చౌదరి, మండల వ్యవసాయాధికారి కె.వెంకటేశ్వరరావుతో కలిసి మండలంలోని వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. మండలంలోని కుడూరు గ్రామంలోని ఈ–క్రాప్ ద్వారా జాఫ్రా పంట నమోదు కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతు ఈ–పంట నమోదు చేయించుకోవడం వల్ల పంట నష్టం. పంటల బీమా, పండిన పంటలకు గిట్టుబాటు ధర, రైతు భరోసా, పీఎం కిసాన్ తదితర ప్రభుత్వ పథకాలు పొందవచ్చాన్నారు. అలాగే పీఎం కిసాన్ పథకం గురించి రైతులకు వివరించి, దానికి సంబంధించిన బయోమెట్రిక్ విధానాన్ని పరిశీలించారు. పీఎం కిసాన్‌కు సంబంధించిన రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకొని తరువాత వ్యవసాయ సహాయకుల ద్వారా సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ వద్ద బయోమెట్రిక్ చేయించుకోవాలని రైతులకు తెలిపారు. ఆయనతో పాటు సిబ్బంది ఉన్నారు.

సైన్స్ ఇన్‌స్పైర్ అవార్డులపై అవగాహన



మాట్లాడుతున్న డీఈవో రమేష్

పాడేరు రూరల్: జిల్లాలోని అన్ని యూపి, హైస్కూల్స్‌లో పనిచేస్తున్న సైన్సు ఉపాధ్యాయులు విద్యార్థులందరికి జిల్లా ఇన్‌స్పైర్ అవార్డ్స్ 2022 ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ రమేష్ అన్నారు. పాడేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల్లో సైన్సు ఉపాధ్యాయులకు బుధవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి పాఠశాల నుంచి 5 ప్రాజెక్టులు ఎంపిక చేయాలన్నారు. ఎంపికైన ప్రాజెక్టుకు రూ.10వేలు చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఈ సైన్స్ ఇన్‌స్పైర్ అవార్డ్స్‌లో ఆరవ తరగతి నుంచి పదో తర గతి వరకు విద్యార్థులు పాల్గొవచ్చన్నారు. స్కిల్ ఇండియా, మేకిన్ ఇండియా, స్వచ్ఛభారత్, పర్యావరణం, ఆరోగ్య పరిశుభ్రత, శీతోష్ణ స్థితి, వాతావరణం, గణితం తదితర అంశాలపై ప్రాజెక్టులు తయారు చేయాలని, వాటిని జిల్లా స్థాయికి పంపించాలన్నారు. జిల్లా సైన్స్ అధికారి కె.ప్రసాద్, హెచ్ఎం కృష్ణమూర్తి, సైన్సు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గిరిజన రైతులకు ఐఐఎంఆర్ సహకారం



గిరిజన రైతులతో ఐఐఎంఆర్ ప్రతినిధులు

జి.మాడుగుల: మండలంలో సొలభం పంచాయతీలో బుధవారం భారత చిరుధాన్య పరిశోధన సంస్థ ప్రోత్సాహంతో సర్పంచ్ ఐసరం హనుమంతరావు అధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని ఐఐఎంఆర్ ప్రతినిధులు డాక్టర్ శ్రీనివాసబాబు, డాక్టర్ సంగప్ప ఏర్పాటు చేశారు. నాలుగు పంచాయతీలకు చెందిన గిరిజన రైతులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఐఐఎంఆర్, నాబార్డు సంయుక్తంగా గిరిజన రైతులకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. విజయవాడకు చెందిన ఐఐఎంఆర్ ప్రతినిధి సబలా సరస్వతి రైతు ఉత్పత్తిల సంఘం ఆవశ్యకతను వివరించారు. ఎస్‌వీడీఎస్ కార్యదర్శి జోగినాయుడు మాట్లాడుతూ రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని త్వరలోనే రిజిస్ట్రేషన్ చేయించనున్నట్టు తెలిపారు. ఐఐఎంఆర్ ప్రతినిధులు, రైతు ఉత్పత్తిదారుల సంఘం నాయకులు ఎంపీడీవో జయసాగర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఉత్పత్తుల ప్రోసెసింగ్, మార్కెటింగ్ చేయటానికి సహకరిస్తానని ఎంపీడీవో హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. మాజీ ఎంపీటీసీ బాలయ్యదొర, గ్రామ పెద్దలు మత్స్యకొండబాబు, రవికుమార్, చిరంజీవినాయుడు, నాలుగు పంచాయతీల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

తెప్పబోల్తాపడి మత్స్యకారుడు మృతి

నక్కపల్లి: బంగారయ్యపేట గ్రామంలో సముద్రంలో తెప్ప బోల్తాపడి యజ్జల రమణ(45) అనే మత్స్యకారుడు దుర్మరణం పాలయ్యాడు. మృతుడి కుమారుడు శ్రీనివాస్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు వివరాలు ఇలా ఉన్నాయి. రమణతోపాటు మరో ముగ్గురు కలిసి బుధవారం తెల్లవారు జామున సముద్రంపైకి వేటకు వెళ్లారు. తిరిగి వస్తుండగా ఐదుగంటల సమయంలో ఒడ్డుకు చేరుకునే సమయంలో తెప్ప బోల్తా పడింది. ఈ ఘటనలో తెప్ప కింద రమణ పడిపోయాడు. నీరు తాగడంతో అపస్మారక స్థితికి చేరుకుని, ఊపిరి ఆడక మరణించాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యాచకుడి మృతి

యలమంచిలి: జాతీయ రహదారిపై కొక్కిరాపల్లి కూడలికి సమీపంలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యాచకుడు మృతి చెందినట్టు యలమంచిలి రూరల్ ఎస్‌ఐ సన్నిబాబు తెలిపారు. ఈ ప్రాంతంలో యాచక వృత్తి చేస్తూ జీవిస్తున్న ఆ వ్యక్తిని జాతీయ రహదారి దాటుతున్న సమయంలో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన అతను అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదంలో అతని శరీరం నుజ్జయింది. కొక్కిరాపల్లి వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ తెలిపారు. మృతుడి వివరాలు, ఢీ కొట్టిన వాహనం వివరాలు తెలియలేదన్నారు.

గిరిజన విద్యార్థి ఆకస్మిక మృతి

మారేడుమిల్లి: వై.రామవరం మండలం ఎడ్లకొండ గ్రామానికి చెందిన ఓ గిరిజన విద్యార్థి మృతి చెందాడు. మంగళవారం రాత్రి జరిగిన ఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. వై.రామవరం మండలం గుర్తేడు పంచాయతీ పరిధిలోని లోతట్టు ప్రాంతమైన ఎడ్లకొండ గ్రామానికి చెందిన సాదల లోకేశ్వర రెడ్డి (12) స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల ఆశ్రమ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. అతని తల్లిదండ్రులు కుమారుడిని చూడడానికి మంగళవారం పాఠశాలకు వచ్చారు. అయితే తమ కుమారుడు నీరసంగా ఉన్నాడని తమ కూడా ఇంటికి తీసుకువెళ్తామని పాఠశాల సిబ్బందికి చెప్పి ఇంటికి తీసుకువెళ్లారు. అయితే ఇంటి వద్ద అదే రోజు రాత్రి ఆ విద్యార్థి మృతి చెందాడు. దీనిపై పాఠశాల ప్రిన్సిపాల్ అహ్మద్ ఆలీషాను వివరణ కోరాగా విద్యార్థి ఆరోగ్యంగానే ఉన్నాడని, ఎటువంటి అనారోగ్యానికి గురికాలేదన్నారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థి తల్లిదండ్రులు తమ కుమారుడిని ఇంటికి తీసుకువెళ్తామని బలవంతంగా తీసుకువెళ్లారని, తాము ఎంత నచ్చజెప్పినా వినలేదని వివరించారు. విద్యార్థి మృతి చాలా బాధాకరమని అన్నారు.

గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే



సమావేశంలో మాట్లాడుతున్న పీవో సూరజ్ గనోరే

రంపచోడవరం: గ్రామాల్లో గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే వైద్యాధికారులను ఆదేశించారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో ఏడు మండలాల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గర్భిణులను గుర్తించి వారి వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. గర్భిణులకు రక్తహీనత లేకుండా వైద్య పరీక్షలు చేయాలని, మందులు పంపిణీ చేయాలని సూచించారు. ఆస్పత్రుల్లో ప్రసవాలపై గర్భిణులకు అవగాహన కల్పించాలన్నారు. నెలలు నిండిన గర్భిణులను గుర్తించి, ప్రసవానికి 15 రోజులు ముందు ఆస్పత్రిలో చేర్పించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులను ఏఎన్ఎంలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్ల సమన్వయంతో తరచూ వైద్య సేవలందించాలన్నారు. ఏడీఎంహెచ్‌వో డాక్టర్ అనూష, డాక్టర్ ప్రభాస్, తదితరులున్నారు.

మెరుగైన బోధన అందించాలి

డీడీ కొండలరావు



ముంచంగిపుట్టు బాలుర పాఠశాల-1లో రికార్డులను పరిశీలిస్తున్న డీడీ

ముంచంగిపుట్టు: మండలంలోని పలు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో గిరిజన సంక్షేమ విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఐ.కొండలరావు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి పఠనాశక్తిని పరిశీలించారు. సాయంత్రం 6 గంటల సమయంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర, బాలికల పాఠశాల-1లలో విద్యార్థులకు అందిస్తున్న మోనును పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీడీ కొండలరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యా ప్రమాణాలు పాటిస్తూ మెరుగైన విద్యను అందించాలన్నారు. పాఠశాలల్లో నూరు శాతం విద్యార్థుల హాజరు ఉండాలని, భోజన మెనూ, విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని, ప్రభుత్వ నిబంధనలు పక్కాగా అమలుచేయాలని ఆదేశించారు. హెచ్ఎంలు మాణిక్యాలరావు, రామారావు, లక్ష్మీ, బాబూరావు, నిర్మల తదితరులున్నారు.

ప్రతినిధులు, నేతలు గిరి గ్రామదర్శిని సందర్శన



గిరి గ్రామదర్శిని వద్ద అరకు ఎంపీ, పాడేరు ఎమ్మెల్యే, జడ్పీ, జీసీసీ చైర్‌పర్సన్‌లు , నేతలు

సాక్షి,పాడేరు: అరకులోయలోని పర్యాటక ప్రాంతమైన పెదలబుడు గిరి గ్రామదర్శినిని ప్రజాప్రతినిధులు బుధవారం సందర్శించారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారంలో బిజీగా ఉండే ప్రజా ప్రతినిధులంతా ఆట విడుపుగా గిరి గ్రామదర్శినిని సందర్శించారు. అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్భ నర్సింగరావు, జడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, జీసీసీ చైర్‌పర్సన్ డాక్టర్ శోభ స్వాతిరాణి, ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్‌తో పాటు అరకు, పాడేరు నియోజకవర్గాల్లోని పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న మహిళా ప్రతినిధులు సందర్శించిన వారిలో ఉన్నారు.

గంజాయి కోసం బైక్‌ల చోరీ

- 13 ద్విచక్ర వాహనాలు అపహరించిన ఆరుగురు యువకులు
- వాటిని ఏజెన్సీలో విక్రయించగా వచ్చిన డబ్బుతో గంజాయి సేవనం
- నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు
- రూ.21 లక్షలు విలువ చేసే 13 వాహనాలు స్వాధీనం
- మీడియాకు వివరాలు వెల్లడించిన క్రైం డీసీపీ నాగన్న



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న క్రైం డీసీపీ నాగన్న



స్వాధీనం చేసుకున్న బైక్‌లు

దొండపర్తి (విశాఖ దక్షిణ): జల్సాలకు అలవాటు పడిన యువకులు గంజాయి, డబ్బుల కోసం ద్విచక్ర వాహన దొంగలుగా మారారు. పార్క్ చేసి ఉన్న బైక్‌లను అపహరిస్తూ.. వాటిని ఏజెన్సీ ప్రాంతాల్లో విక్రయించడాన్ని అలవాటుగా మార్చుకున్నారు. వచ్చిన డబ్బుతో గంజాయి కొనుగోలు చేస్తూ మత్తుకు బానిసలయ్యారు. విశాఖలోనే కాకుండా అనకాపల్లి జిల్లాలో కూడా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పార్క్ చేసి ఉన్న ద్విచక్ర వాహనాలను దొంగలిస్తూ పోలీసులకు సవాల్ విసిరారు. ఇదే తరహాలో మల్కాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన బైక్ చోరీ కేసులో పోలీసుల దర్యాప్తులో ఈ ముఠా వ్యవహారం బట్టబయలైంది. దీంతో ఆరుగురు స్నేహితులను అరెస్టు చేసి వారి నుంచి రూ.21 లక్షలు విలువ చేసే 13 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుల్లో ఒకరు బాలుడు ఉన్నాడు. ఇందుకు సంబంధించిన వివరాలను పోలీస్ కమిషనరేట్ సమావేశ మందిరంలో మీడియాకు క్రైం డీసీపీ జి.నాగన్న బుధవారం వెల్లడించారు. ఆయన చెప్పిన వివరాల ప్రకారం... మల్కాపురం ప్రాంతానికి చెందిన బొమ్మల భాను ప్రసాద్ హెచ్‌పీసీఎల్‌లోని ఒక ప్రైవేటు సంస్థలో హెల్పర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 21న సాయంత్రం 5.30 గంటలకు తన బైక్‌ను జనతాకాలనీలో హనుమాన్ టెంపుల్ వద్ద పార్క్ చేసి విధులకు వెళ్లాడు. ఆ మరుసటి రోజు ఉదయం 8.30 గంటలకు విధులు ముగించుకొని రాగా పార్క్ చేసిన బైక్ కనిపించలేదు. దీంతో ప్రసాద్ గత నెల 25న మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వరుస బైక్ చోరీలు జరుగుతుండడంతో ఈ కేసును పోలీసులు ఛాలెంజ్‌గా తీసుకున్నారు.

సీసీ కెమెరాల ఫుటేజీ సాయంతో..

జోన్ – 2 క్రైం ఏసీపీ సీహెచ్.పెంటారావు పర్యవేక్షణలో హార్బర్ క్రైం ఇన్‌స్పెక్టర్ ఎం.అవతారం, మల్కాపురం క్రైం ఎస్‌ఐ పి.డి.బి.శంకర్, వన్‌టౌన్ క్రైం ఎస్‌ఐ పి.శ్రీనివాసరావుతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం సీసీ కెమెరాల ఫుటేజీ, ఇతర సాంకేతిక ఆధారాలను పరిశీలించి చోరీ చేసిన వారిని గుర్తించారు. నక్కపల్లికి చెందిన కుమ్మిరెడ్డి శివ (25), పాయకరావుపేటకు చెందిన దంతులూరి సూర్యతేజ(19), నర్సీపట్నంకు చెందిన సేనాపతి సాయి(21), పెదగంట్యాడకు చెందిన ధర్మాల నాగరాజు(20), ఇమ్మిడిశెట్టి వెంకటేష్(19)తోపాటు ఒక బాలుడు బైక్‌లను అపహరిస్తున్నట్లు నిర్ధారణకు వచ్చి వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. వీరిలో కొందరిని మల్కాపురంలో మారుతీ సర్కిల్ వద్ద అదుపులోకి తీసుకోగా మరికొంత మందిని పోర్టు రోడ్డులో అరెస్ట్ చేశారు. వారిని విచారించగా గాజువాకలో 4, పాయకరావుపేటలో 3, దువ్వాడ, మల్కాపురం, ఎస్.రాయవరం, నర్సీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక్కో బైక్‌తోపాటు, మరో రెండు బైక్‌లు(ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు) చోరీ చేసినట్లు అంగీకరించారు. వారి నుంచి మొత్తం 13 బైక్‌లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు డీసీపీ వెల్లడించారు. కొంత మంది వాహనదారుల నిర్లక్ష్యం కారణంగా కూడా బైక్ చోరీలు జరుగుతున్నట్లు చెప్పారు. ఇటువంటివి జరగకుండా వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీసులను అభినందించారు.

క్లుప్తంగా

గవర్నర్‌ను కలిసిన ఎస్టీ కమిషన్ సభ్యులు



గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌ను కలిసిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు

అనంతగిరి: రాజ్ భవన్‌లోని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌ను, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు జంపరంగి లిల్లీ, కొర్రా రామలక్ష్మి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వారితోపాటు వైఎస్సార్‌సీపీ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సురేష్‌కుమార్ తదితరులున్నారు.

9 నుంచి సామాజిక తనిఖీలు



ఏపీడీ రామారావు

కొయ్యూరు: చింతపల్లి క్లస్టర్ పరిధిలో ఏర్పాటు చేసిన వైఎస్సార్ జలకళ బోర్లపై ఈనెల 9 నుంచి 14వ తేదీ వరకు సామాజిక తనిఖీలు (ఆడిట్) నిర్వహిస్తారని ఏపీడీ రామారావు తెలిపారు. దీనికి సంబంధించి రికార్డులను సిద్ధంగా ఉంచాలని చింతపల్లి, గూడెం కొత్తవీధి, కొయ్యూరు మండలాల ఏపీవోలను ఆదేశించామన్నారు. ఆయన బుధవారం వీఆర్‌పీలతో సమావేశం నిర్వహించారు. డ్రాగన్ ఫ్రూట్ సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రైతులకు కమలా, దానిమ్మ, చింత మొక్కలు సరఫరా చేయాలన్నారు. ఏపీవో రాజు పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో ఏడీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ



జి.మాడుగుల అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణుల ఆరోగ్య పరీక్షలను పర్యవేక్షిస్తున్న ఏడీఎంహెచ్‌వో డాక్టర్ లీలాప్రసాద్

జి.మాడుగుల: మండలంలో గెమ్మెలి, జి.మాడుగుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అల్లూరి జిల్లా అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ లీలాప్రసాద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. రికార్డులను పరిశీలించారు. పీహెచ్‌సీలో గర్భిణులకు డాక్టర్ విఘ్నేష్ అందిస్తున్న వైద్య సేవలను పర్యవేక్షించారు. అనంతరం డాక్టర్ లీలాప్రసాద్ గర్భిణులకు ఆరోగ్య భద్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. డాక్టర్ సోముదొర, ఆరోగ్య విస్తరణ అధికారులు ప్రకాష్, సింహాద్రి, సిబ్బంది ఉన్నారు.

సమయపాలన తప్పనిసరి



విద్యార్థిని ప్రశ్నిస్తున్న ఎంఈవో చంద్రశేఖర్

గూడెం కొత్తవీధి: చీడిగొంది, లక్కవరం, సాగులు, కుంకుమపూడి గ్రామాల్లోని పాఠశాలలను ఎంఈవో చంద్రశేఖర్ బుధవారం సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో ఉపాధ్యాయులు విధులు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. సమయపాలన పాటించాలన్నారు.అనంతరం విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పరిశీలించారు. మారుమూల ప్రాంతాల్లో పాఠశాలల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు.

రైతులకు విత్తనాల పంపిణీ



తీగలవలసలో రాజ్‌మా విత్తనాలు పంపిణీ చేస్తున్న ఏవో సరోజిని తదితరులు

హుకుంపేట: తీగలవలస పంచాయతీలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఏవో సరోజిని, సర్పంచ్ బేసు, ఎంపీటీసీ నాగరాజు రైతులకు ప్రభుత్వం రాయితీపై అందించిన రాజ్‌మా విత్తనాలను పంపిణీ చేశారు. మోహన్, లక్ష్మి తదితరులున్నారు.

పెదబయలు: బొండాపల్లి సర్పంచ్ బస్సుదొర మత్స్యరాజు, ఏవో ఆధ్వర్యంలో బొండాపల్లి , గిన్నెలకోట పంచాయతీ రైతులకు రాజ్‌మా విత్తనాలను బుధవారం పంపిణీ చేశారు. ఎంపీటీసీ శంకర్‌రావు, వీఆర్వో నాగరాజు, మహిళా పోలీసు సుమిత్ర, హార్టికల్చర్ అసిస్టెంట్ శివలింగం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన

- రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి
- జోరువానలో సాగిన గడప గడపకు మన ప్రభుత్వం



తూర్రురులో వర్షంలో పర్యటిస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

మారేడుమిల్లి: రాష్ట్రంలో సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనను కొనసాగిస్తున్నారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని సున్నంపాడు పంచాయతీ పరిధిలోని తూర్రురు, రామన్నవలస, సున్నంపాడు గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పార్టీ నాయకులతో కలిసి బుధవారం నిర్వహించారు. ఆమెకు మహిళలు హారతులు పట్టి పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. వర్షం జోరుగా కురుస్తున్నప్పటికీ లెక్క చేయకుండా వానలో తడుస్తూ ప్రతి గడపకు వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుతీరుపై ఆరా తీశారు. ఆయా గ్రామాల్లో 275 గడపలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో గిరిజనులకు ఆర్థిక తోడ్పాటు అందుతోందన్నారు. కరోనా కష్టకాలంలో కూడా అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే సుపరిపాలన అందుతోందన్నారు. ఎంపీపీ సార్ల లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలజీ బాబు, వైస్ ఎంపీపీ లక్కోండ రవికుమార్, మండల కో–ఆప్షన్ సభ్యుడు గురుకు ధర్మరాజు, పార్టీ మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి బొడ్డేటి గంగరాజు, యూత్ అధ్యక్షుడు గొర్లె అనిల్ ప్రసాద్ (బాబి), సున్నంపాడు, బోదులూరు సర్పంచ్‌లు లచ్చిరెడ్డి, ప్రేమలత, మారేడుమిల్లి ఉప సర్పంచ్ వీరబాబు, నాయకులు కర్రి శ్రీనివాస రెడ్డి, దూడ స్మిత్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడుతో పాఠశాలల అభివృద్ధి



పాఠశాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న వైస్ ఎంపీపీ సుమాంజలి

అరకులోయ రూరల్: బొండం పంచాయతీ నిన్నిమామిడివలస ఎంపీపీ పాఠశాలలో నాడు–నేడు ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులకు వైస్ ఎంపీపీ సుమాంజలి బుధవారం శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ నాడు–నేడు ద్వారా పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. విద్యార్థులకు ఉన్నత మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి గిరిజనుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ భాస్కర్‌రావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గాసి, ఉపాధ్యాయురాలు మంజుల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ పీవో దృష్టికి రహదారి సమస్య



ఐటీడీఏ పీవో గోపాలకృష్ణకు సమస్యను వివరిస్తున్న రామ్‌గోపాల్

గూడెంకొత్తవీధి: జీకే వీధి పర్యటనకు వచ్చిన ఐటీడీఏ పీవో గోపాలకృష్ణను కలిసి సీలేరు రహదారి సమస్యను విన్నవించినట్టు భారతీయ ఆదివాసీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గడుతూరి రామ్‌గోపాల్ చెప్పారు. దీంతో పాటు అటవీశాఖ అభ్యంతరాల కారణంగా నిలిచిన చౌడుపల్లి–జర్రెల రహదారి కోసం తెలియజేశామన్నారు. దీనిపై స్పందించిన పీవో ఆయా రహదారుల పనులకు చర్యలు తీసుకోనున్నట్టు చెప్పారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



రోగులకు ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

ముంచంగిపుట్టు: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జి.మాడుగుల సీఐ జి.సత్యనారాయణ చెప్పారు. మండలంలోని లక్ష్మీపురం పంచాయతీలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు చంద్రశేఖర్, చలపతిరావు మాట్లాడుతూ వేడి నీటిని తాగాలని, పరిసరాల, వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రత పాటించాలని, నిల్వ ఆహారం తీసుకోవద్దని సూచించారు. సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ అనారోగ్యమైతే తక్షణమే వైద్య సేవలు పొందాలన్నారు. శిబిరంలో సుమారు 516 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. రోగులకు భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో విశాఖకు చెందిన అమృత్ హృదయ్ స్వచ్ఛంద సంస్థ సేవలందించింది. సంస్థ ప్రతినిధి కోన ప్రకాష్, వైద్య సిబ్బంది రాజారావు తదితరులు పాల్గొన్నారు.

కాశీపట్నంలోని వైద్య శిబిరం

అనంతగిరి: కాశీపట్నం పంచాయతీలో అనంతగిరి పీహెచ్‌సీ వైద్యాధికారి అనూషారావు ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. వారపు సంత కావడంతో వివిధ ప్రాంతాల నుంచి గిరిజనులు శిబిరానికి తరలివచ్చారు. డాక్టర్ అనూషరావు గిరిజనులకు వైద్య పరీక్షలు చేసి, ఆరోగ్యంపై అవగాహన కల్పించి, మందులు అందజేశారు. సిబ్బంది బాలమ్మ, ధనలక్ష్మి, తదితరులున్నారు.

జ్యోతిర్మయికి ఏయూ డాక్టరేట్



ఏయూ వీసీ ప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా డాక్టరేట్ అందుకుంటున్న జ్యోతిర్మయి

అరకులోయ రూరల్: పద్మాపురం గ్రామానికి చెందిన తలపర్తి జ్యోతిర్మయి ఆంధ్రా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. మహిళలు–ఉన్నత విద్య అంశంపై చేపట్టిన పరిశోధనకు డాక్టరేట్ వచ్చినట్టు ఆమె తెలిపారు. ఈ మేరకు ఆంధ్రా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా డాక్టరేట్ పొందడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు అభినందనలు తెలిపారు.

సెల్ఫ్ అఫిడవిట్‌తో కులధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలి



జేసీకు లేఖను అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రాజవొమ్మంగి: వైఎస్సార్ చేయూత పథకం వర్తించేలా అర్హులైన వాల్మీకులకు గతంలో మాదిరిగా సెల్ఫ్ అఫిడవిట్‌తో కులధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని రాజవొమ్మంగి మండల వైఎస్సార్‌సీపీ నాయకులు జేసీ శివ శ్రీనివాస్‌ను కోరారు. జేసీ బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి రాసిన లేఖను వారు జేసీకు అందజేశారు. కులధ్రువీకరణ పత్రాలు లేక మండలంలో దాదాపు 60 మంది వాల్మీకులు చేయూతకు అనర్హులయ్యారని, వీరికి న్యాయం చేయాలని జేసీను కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణ, పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటేష్‌రాజు, కో–ఆప్షన్ మెంబర్ కామేష్ తదితరులున్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం

గంగవరం : మహిళలు పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని, బాలింతలు, గర్భిణులు మంచి పోషకాహారం తీసుకవాలని వైస్ ఎంపీపీ కుంజం గంగాదేవి అన్నారు. ఐసీడీఎస్ సీడీపీఓ లక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక అంగన్‌వాడీ కేంద్రం–1లో పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహిళలకు పోషణ కిట్లు, ప్రీ స్కూల్ కిట్లును పంపిణీ చేశారు. సూపర్‌వైజర్ సత్యవతి, అంగన్‌వాడీ వర్కర్ కటాక్షం తదితరులు పాల్గొన్నారు.

మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు



ప్రజలతో మాట్లాడుతున్న ఎస్‌ఐ సంతోష్‌కుమార్

డుంబ్రిగుడ: మైనర్లకు వాహనాలు ఇచ్చిన ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని డుంబ్రిగుడ ఎస్‌ఐ సంతోష్‌కుమార్ అన్నారు. కించుమండ గ్రామంలో ఆయన బుధవారం పర్యటించిన, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వద్దన్నారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని, గంజాయికి బదులు వాణిజ్య పంటలు సాగు చేసుకోవాలని సూచించారు.

మావోయిస్టులకు వ్యతిరేకంగా పోస్టర్లు



రాజవొమ్మంగి: మావోయిస్టులకు వ్యతిరేకంగా రాజవొమ్మంగిలో పలు చోట్ల మంగళవారం వాల్‌పోస్టర్లు వెలిశాయి. యువత ప్రభుత్వం వారు అందజేస్తున్న ఉచిత శిక్షణను, కెరీర్ గైడెన్స్‌ను, ఉపాధి అవకాశాలను ఉపయోగించుకొంటే ఏ విధంగా అభివృద్ధి చెందవచ్చు, అలా కాకుండా మావోయిస్టుల్లో చేరితే ఎదురయ్యే దుష్పరిణామాలను పోస్టర్లలో ఫోటోలతో ముద్రించారు.

నేడు పెదబిడ్డలో గడప గడపకు

అనంతగిరి: పెదబిడ్డ పంచాయతీలో కంటిపురం, బల్లుగుడ గ్రామాల్లో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీపీ శెట్టి నీలవేణి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పాల్గొంటారని, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

పెద్దగెద్దాడలో..

రంపచోడవరం: పెద్దగెద్దాడలో గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ జల్లేపల్లి రామన్నదొర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొంటారని, పార్టీ శ్రేణులు, అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెదబయలు: పాడేరు నుంచి ముంచంగిపుట్టు వరకు ఉన్న 33 కేవీ లైన్‌లో మెయింటెనెన్స్ పనుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు స్థానిక సబ్ స్టేషన్ ఈఈ కె.మల్లికార్జునరావు ఒక ప్రకటనలో తెలిపారు. 33 కేవీ లైన్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు, విద్యుత్ స్తంభాల మరమ్మతు తదితర పనులు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. ఈ కారణంగా పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల్లో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

దసరా ఉత్సవ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

సాక్షి, పాడేరు : స్థానిక మెయిన్ రోడ్డులోని ప్రభుత్వ పాత ఆస్పత్రి సెంటర్‌లో అక్టోబర్ 2 నుంచి 6వ తేదీ వరకు విజయదశమి ఉత్సవాల నిర్వహణకు కమిటీని బుధవారం ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షుడిగా సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా వైస్ ఎంపీపీ శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా శ్రీను, గౌరవాధ్యక్షుడిగా బుజ్జి, బిక్కవోలు రవి, సహాయ కార్యదర్శిగా రామునాయుడు, కోశాధికారులుగా ఉపసర్పంచ్ బూరెడ్డి రామునాయుడు, రవీంద్ర, ప్రతినిధులుగా వెంకటరమణ, సూర్యనాగు, తాజుద్దీన్, గణేష్, మజ్జి విశ్వనాథ్, తదితరులు ఎన్నికయ్యారు.

మినీ అంగన్‌వాడీలను మెయిన్ కేంద్రాలుగా మార్చాలి

కొయ్యూరు: మినీ అంగన్వాడీలను మెయిన్ కేంద్రాలుగా మార్చాలని మండల సీఐటీయూ నాయకులు అప్పలనాయుడు సూచించారు. ఆయన బుధవారం అంగన్‌వాడీ వర్కర్లతో సమస్యలపై ఆందోళన చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. సూరిబాబు, అచ్చియమ్మ, ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పూజలు

అరకులోయ రూరల్: రాహుల్‌గాంధీ చేపడుతున్న పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ అరకులోయలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచిపెంట శాంతకుమారి, దయానిధి, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

13న సర్వసభ్య సమావేశం

పెదబయలు: మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల 13న జరుగుతుందని స్థానిక ఎంపీడీవో ఎల్. పూర్ణయ్య తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మండల పరిషత్ కార్యాయంలో సమావేశం జరుగుతుందని జెడ్పీటీసీ , ఎంపీటీసీలు, సర్పంచ్‌లు,అన్ని శాఖల మండల స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

రహదారులు జలమయం



వై.రామవరంలో పొంగి పొర్లుతున్న చింతకర్రపాలెం కొండవాగు

మారేడుమిల్లి/దేవీపట్నం/వై.రామవరం: రంపచోడవరం నియోజకవర్గంలో మారేడుమిల్లి, దేవీపట్నం, వై.రామవరం ప్రాంతాల్లో బుధవారం భారీ వర్షం కురిసింది. రహదారులు జలమయమయ్యాయి. వాగులు, గెడ్డలు ఉధృతంగా ప్రవహించాయి. పలుచోట్ల విద్యుత్ సమస్య తలెత్తింది. సెల్ సిగ్నల్ వ్యవస్థ స్తంభించింది. పొలాల్లో వర్షపు నీరు చేరడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డికి ఘన స్వాగతం



థింసా నృత్యం చేస్తున్న వై.వి.సుబ్బారెడ్డి

అరకులోయ రూరల్: అరకులోయలో బుధవారం పర్యటనకు వచ్చిన టీటీడీ దేవస్థానం ఛైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉమ్మడి విశాఖ జిల్లా రీజనల్ కో–ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డిని గిరిజన సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గిరిజనులతో కలిసి వై.వి.సుబ్బారెడ్డి థింసా నృత్యం చేశారు. అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, అరకు, పాడేరు ఎమ్మెల్యేలు చెట్టి పాల్గుణ, కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, జీసీసీ చైర్‌పర్సన్ స్వాతిరాణి, ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు నర్సింగరావు తదితరులు థింసా నృత్యం చేసిన సందడి చేశారు. అరకు, పాడేరు నియోజకవర్గాలకు చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

అరకు కాఫీ రుచి చూసిన వైవీ సుబ్బారెడ్డి



అరకు కాఫీ సేవిస్తున్న టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి, పక్కన ప్రభుత్వ విప్ ధర్మశ్రీ, అరకు ఎమ్మెల్యే పాల్గుణ

సాక్షి, పాడేరు : అరకులోయలోని టూరిజం శాఖకు చెందిన హరిత వ్యాలీ రిసార్టులో టీటీడీ ఛైర్మన్, ఉమ్మడి విశాఖ జిల్లా రీజనల్ కో–ఆర్డినేటర్ , వై.వి.సుబ్బారెడ్డి కొంతసేపు సేదతీరారు. ఈ సందర్భంగా అరకు కాఫీ రుచి చూశారు. ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, మాజీ మంత్రి బాలరాజు, బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సుధాకర్‌లు కూడా కాఫీ తాగారు.

ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలి



ముంచంగిపుట్టులోని సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సీతమ్మ

ముంచంగిపుట్టు: ఎంపీడీవో కార్యాలయం సమావేశం మందిరంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలన్నారు. మండలంలో అభివృద్ధి పనులను అధికారులు వివరించారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు మాట్లాడుతూ సంక్షేమ పథకాలపై అధికారుల పర్యవేక్షణ లేదని, ఇంజినీరింగ్ అధికారులు మండల కేంద్రాల్లో అందుబాటులో లేకపోవడంపై సభ్యులు నిలదీశారు. అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులపై ఉన్నతాధికారుల ఫిర్యాదుతో పాటు పలు అంశాలపై తీర్మానం చేశారు.

ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ మండలస్థాయి అధికారులు శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులపై స్థానిక సర్పంచ్, ఎంపీటీసీలకు తెలియజేయాలన్నారు. వైస్ ఎంపీపీలు సత్యనారాయణ, భాగ్యవతి, ఎంపీడీవో కుమార్, తహసీల్దార్ నర్సమ్మ, ఎంఈవో చెల్లయ్య, ఏవో మోహన్‌రావు, జీసీసీ మేనేజర్ మోహన్, ఏపీఎం దేవమంగ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం బహిష్కరణ



సమావేశాన్ని బహిష్కరించి బయటకు వెళ్లిన వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు

చింతూరు: అధికారుల వైఖరికి నిరసనగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరగాల్సిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ప్రజా ప్రతినిధులు బహిష్కరించారు. అనంతరం ఎంపీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపీపీ సవలం అమల మాట్లాడుతూ సర్వసభ్య సమావేశాలకు అధికారులు గైర్హాజరవడం పరిపాటిగా మారిందన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అధికారులు సమావేశాలకు రాకుండా కింది స్థాయి సిబ్బందిని పంపితే ఇక ప్రజా సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని అధికారులు చెప్పాలన్నారు. వరద ముంపు గ్రామాల్లో ప్రజలు వైద్య సేవలకు ఇబ్బందులు పడుతున్నారన్నారు.సర్వసభ్య సమావేశానికి హాజరుకాని అధికారులపై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు మరలా జరిగే సమావేశాలకు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ విషయంపై ఎంపీడీవో రవిబాబును వివరణ కోరగా సమావేశానికి హాజరుకాని అధికారులకు నోటీసులు జారీ చేస్తామన్నారు. వైస్ ఎంపీపీ అర్జున్, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామలింగారెడ్డి, కృష్ణ, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ యువతకు న్యాయం చేయాలి

పాడేరు రూరల్ : షెడ్యూల్డ్ ప్రాంతాల ఉద్యోగ నియామకల కోసం స్థానిక ఆదివాసీ నిరుద్యోగ యువత చేత భర్తీ చేసేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఆదివాసీ జేఏసీ ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు రామరావు దొర డిమాండ్ చేశారు. పాడేరు గిరిజన్ భవన్‌లో పలు ఆదివాసీ సంఘాల నాయకులు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఐటీడీఏ పరిధిలో ఉన్న ఏకలవ్య మోడల్ స్కూల్స్‌లో 118 బోధనేతర సిబ్బంది నియామకాల కోసం జారీ చేసిన జనరల్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలన్నారు. ఆదివాసీ యువతకు న్యాయం చేయాలని కోరారు. గంగరాజు, శ్రీనివాస పడాల్, సుర్ల అప్పారావు, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: ఇటీవల భర్తీ ప్రక్రియ చేపట్టిన ఏకలవ్య ఉపాధ్యాయ ఉద్యోగాలను గిరిజనులకు కేటాయించాలని కోరుతూ ఏపీ ఆదివాసీ జేఏసీ వైస్ ఛైర్మన్ రాజుబాబు పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. పాఠశాలల్లో వంద శాతం ఉద్యోగాలు ఆదివాసీలకు కేటాయించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు.

వైద్యులను నియమించాలని వినతి



వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులతో మాట్లాడుతున్న పీవో రామశేషు

చింతూరు: స్థానిక ఏరియా ఆసుపత్రిలో వెంటనే వైద్యులను నియమించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు బుధవారం ఐటీడీఏ ఎదుట ఆందోళన నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఐటీడీఏ పీవో రామశేషు వారి వద్దకు వచ్చి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ వరద ముంపు గ్రామాల్లో ప్రజలు వైద్య సేవల కోసం ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.

ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నియామకంతో పాటు డెంగ్యూ తదితర పరీక్షలు కిట్లు అందుబాటులో ఉంచాలని వినతిపత్రం అందజేశారు. పీవో రామశేషు మాట్లాడుతూ వైద్యుల నియామకానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎంపీపీ సవలం అమల, వైస్ ఎంపీపీ అర్జున్, వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మండల కన్వీనర్ రామలింగారెడ్డి,కృష్ణ, సీతారామయ్య, సుబ్బారావు, రాంప్రసాద్ పాల్గొన్నారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ సుమిత్‌కుమార్ వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులతో ఫోన్‌లో మాట్లాడారు. కొద్ది రోజుల్లో చింతూరు ఏరియా ఆసుపత్రికి ఇద్దరు డాక్టర్లను నియమిస్తున్నామన్నారు. డెంగ్యూ కిట్లను కూడా అందుబాటులో ఉంచుతామని కలెక్టర్ తెలిపారు.

ఘనంగా వినాయక నిమజ్జనం



పాడేరులో గణేష్ విగ్రహ ఊరేగింపులో సందడి చేస్తున్న గిరిజనులు

సాక్షి,పాడేరు/హుకుంపేట: పాడేరులో మోదకొండమ్మ తల్లి ఆలయ సమీపంలో గత వారం రోజుల నుంచి పూజలందుకుంటున్న గణనాథుని విగ్రహాన్ని బుధవారం పాడేరు పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. మహిళలంతా థింసా నృత్యాలతో సందడి చేశారు. సమీప గెడ్డలో నిమజ్జనం చేశారు. హుకుంపేటలో వినాయకుడి నిమజ్జనం ఘనంగా జరిగింది.

గ్రామాల్లో అన్నసమారాధన

డుంబ్రిగుడ/జి.మాడుగుల: వినాయక చవితి వేడుకల్లో భాగంగా డుంబ్రిగుడ అరకు పంచాయతీ నేరేడివలస, జి.మాడుగుల మండలం సంతబయలులో బుధవారం ఘనంగా అన్నసమారాధన జరిగింది.